


ఓటీటీలోకి మోహన్ లాల్ పీరియాడికల్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?



RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 11-2-2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 141 పేజీలు : 4 వెల : 5-00


## పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం



న్యూఢిల్లీ: **జర్నలిస్ట్ వార్త** తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు 17వ లోక్‌సభ చివరిరోజు సమావేశాల్లో అయోధ్య రామమందిర తీర్మానంపై ప్రధాని మాట్లాడారు.గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 17వ లోక్‌సభను దేశం తప్పకుండా ఆశీర్వదిస్తుందన్నారు'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. మార్గదర్శకంగా సెంగోల్‌ను స్థాపించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో? ఉపయోగపడుతుంది. పార్లమెంట్‌కు హాజరయ్యే సభ్యుల సంఖ్య పెరిగింది.

## కేసీఆర్‌ను తీస్‌మార్ ఖాన్ లే ఏమీ

- కాంగ్రెస్ 420 హామీలునెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు కావాలి
- ఈ బడ్జెట్‌లో కేటాయించింది రూ.53 వేల కోట్లే
- కేసీఆర్‌ను తీస్‌మార్ ఖాన్ లే ఏమీ చేయలేకపోయారు...బుడ్డర్‌ఖాన్ నీవెంత
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్



రాంగోపాల్‌పేట(హైదరాబాద్):
**జర్నలిస్ట్ వార్త**
ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇ చ్చిన 420 హామీలు నెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు అవసరమని, ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ.53 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన శనివారం సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీ ఆడిటోరియంలో సనత్‌నగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 'మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలు 1.67 కోట్ల మంది ఉన్నారు.ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తే నెలకు రూ.4500 కోట్లు... సంవత్సరానికి రూ.54 వేల కోట్లు అవుతుంది. మిగతా పథకాలు ఎలా అమలు చేస్తారు. 100 రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే వారి భరతం పడతాం. రుణమాఫీకే రూ.39వేల కోట్లు కావాలి. రైతుభరోసాకు రూ.24వేల కోట్లు కావాలి. ఇవన్నీ అమలు చేస్తే అదనంగా 1.25లక్షల కోట్లు అవసరం. కానీ నేటి బడ్జెట్ మేడిపండు చందంగా ఉందని'విమర్శించారు.బీఆర్ఎస్‌ను 100 మీటర్ల బొంద తవ్వి పెడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారని, గడ్డపారలు పట్టుకొని లంకెబిందెల కోసం తిరగడం ఆయనకు అలవాటేనని, అందుకే తవ్వుడు గురించి మాట్లాడుతున్నాడన్నారు. 24 ఏళ్లలో కేసీఆర్‌ను ఖతం చేస్తాం అంటూ ఎంతోమంది తీస్మారా?న్‌లు వచ్చినా ఏమీ చేయలేకపోయారని, నీలాంటి బుడ్డర్‌ఖాన్‌లతో ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## బాబ్రీ మసీద్ జిందాబాద్


2లో

## యూపీఏ హయాంలో ఆర్థిక వినాశనమన్న నిర్మలమ్మ


2లో

## ఢిల్లీ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్



2లో

## తెలంగాణ బడ్జెట్ 2,75,891 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10
**జర్నలిస్ట్ వార్త**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలిలో అసెంబ్లీ వ్యవహారా ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశ పెట్టారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చి రూ.2,75,891 కోట్ల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పించారు.
ఈ బడ్జెట్ నాలుగు నెలల కాలానికి అని, జూలైలో పూర్తిస్థాయి బ డ్జెట్‌ను ప్రవేశ పెడతామని మంత్రులు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కో



ట్లుగా పేర్కొన్నారు. మూలధన వ్యయం రూ. 29,669 కోట్లుగా ప్రతిపాదించారు. ద్రవ్యలో టు రూ.32,557 కోట్లుగా, రెవెన్యూ మిగులు రూ.5,944 కోట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలకు అత్యధికంగా రూ.53,196 కోట్లు కేటాయించారు.

## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ

**హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త**తెలంగాణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యద ర్శి నవీన్ మిట్టల్ ఉత్త ర్వులు జారీ చేశారు .పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్‌లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లో తహసీల్దార్లను బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్టీజోన్-1లో 84 మంది, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తహసీల్దార్లను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

## అమలు చేస్తామనుడే తప్ప పైసా ఇవ్వని సర్కార్

పదేండ్లలో ప్రపంచాన్ని అబ్బురపర్చిన తెలంగాణ పథకాలు..
కాంగ్రెస్ బడ్జెట్‌లో నివ్వెరపోయాయి. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 'ఓట్‌ఆన్ అకౌంట్' బడ్జెట్..

- **గ్యారెంటీ లేని బడ్జెట్**
- **అమలు చేస్తామనుడే తప్ప పైసా ఇవ్వని సర్కార్**
- **గ్యారెంటీలకు మూడోవంతే నిధుల కేటాయింపు**
- **అంబేద్కర్ అభయహస్తం ఊసేలేని తొలి పద్దు**
- **పత్తాలేని నిరుద్యోగభృతి.. ఆటోడ్రైవర్లకు ఊరటేది?**
- **అంచనాలు, కేటాయింపులకు మధ్య భారీ తేడా**
- **విద్యకు 15% ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ..**
- **తీరా తొలి బడ్జెట్‌లో 7.75శాతమే కేటాయింపు**




హైదరాబాద్, ఫిబ్రవరి 10 **జర్నలిస్ట్ వార్త** : రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఎన్నికల వేళ, ఆ తర్వాత ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పదే పదే ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం మాట నిలుపుకోలేకపోయింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వేసిన అంచనాలకు, కేటాయింపులకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్తున్నా.. అందులోని అంశాలు కలిపితే మొత్తం దాదాపు 16 హామీలు ఇచ్చింది. ఇందులో రెండు అంశాలు మినహా మిగతా 14 ఆర్థికంగా ముడిపడి ఉన్నవే. వీటిని అమలు చేయాలంటే ఏటా సుమారు రూ.1.70 లక్షల కోట్ల మేర అవసరం అవుతాయని గతంలో ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకొన్నది. అంటే డిమాండ్‌లో 31 శాతం మాత్రమే ప్రతిపాదించింది.

జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

# నారాయణ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య.. కారణం ఇదే!

మాదాపూర్, ఫిబ్రవరి 10: నారాయణ విద్యాసంస్థకు చెందిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకుని ప్రాణం తీసుకున్నాడు. మార్కులు తక్కువ వచ్చాయని మాదాపూర్ నారాయణ కాలేజీలో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్‌లోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని రామానుజన్ క్యాంపస్ నారాయణ కాలేజీలో శనివారం (ఫిబ్రవరి 10) చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



హైదరాబాద్‌లోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని రామానుజన్ క్యాంపస్ నారాయణ కాలేజీలో శ్రీకాళహస్తికి చెందిన విజయ్ కుమార్ (17) అనే విద్యార్థి ఐఐటీ లాంగ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. తాజాగా ఐఐటీ ఫలితాల్లో తనకు తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపం చెందిన విజయ్ తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై కాలేజీ యాజమన్యం పోలీసులకు సమాచారం అందించగా.. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఓ పోలీస్ అధికారి మీడియాకు తెలిపారు.

కాగా నారాయణ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యలు షరా మామూలే. ఇప్పటికే పలువురు విద్యార్థులు ఈ కాలేజీల్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. యాజమాన్యం పెట్టిన మార్కుల ఒత్తిడి తట్టుకోలేక విద్యాకుసుమాలు నేలరాలుతున్నాయి. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడటంతో కలకలం సృష్టించింది. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న అఖిల భారత విద్యార్థి సంఘం ( ఏబీవీపీ) నాయకులు సంబంధిత కాలేజీ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. నారాయణ కాలేజీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాలేజీ గుర్తింపును రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు.

# షర్మిల కాబట్టి బాపట్ల దాటగలిగారు..

## వేరే వాళ్లయితేనా?: కోన రఘుపతి




బాపట్ల: బాపట్ల సభలో సీఎం జగన్, తనపైనా వైఎస్ షర్మిల తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే కోన రఘుపతి మండిపడ్డారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల.. వైఎస్ కుమార్తె కావడం వల్లే బాపట్ల దాటనిచ్చామన్నారు. వైఎస్‌పై ఉన్న అభిమానంతో ఆమెను క్షమిస్తున్నట్లు చెప్పారు. షర్మిల కాకుండా.. మరో నేత ఎవరైనా అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటే పట్టణం దాటేవారు కాదన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరన్నారు. ఎంతమంది నాయకులు వచ్చినా జగన్‌ను ఏమీ చేయలేరన్నారు.

బాపట్ల సభలో షర్మిల ఏమన్నారంటే?..

బుధవారం రాత్రి బాపట్లలో రోడ్ షో అనంతరం బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. సీఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 'తాడేపల్లిలో కోటలు నిర్మించుకొని ఐదేళ్లపాటు బయటకు రాలేదు. ఎన్నికల ముందు సిద్ధం అంటూ వస్తున్నారు. మీరు దేనికి సిద్ధం? మళ్లీ రూ.8 లక్షల కోట్లు అప్పు చేయడానికా? మద్యపాన నిషేధం అని మరోసారి మోసం చేయడానికా? పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని దగా చేయడానికా? లిక్కర్, మైనింగ్ మాఫియాలకు దోచిపెట్టడానికా? అసలు దేనికి సిద్ధమో చెప్పండి జగనన్నా' అని నిలదీశారు. 'ఐదేళ్లలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? ఒక్క గ్రూప్‌-1 పోస్టు అయినా భర్తీ చేశారా? మద్యం విక్రయించి రూ.వేల కోట్లు దోచుకోలేదా?' అని మండిపడ్డారు.

ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. కొత్త పరిశ్రమలు రాలేదు. విద్యార్థులకు బోధన రుసుములు ఇవ్వలేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాల్లేవు. విశ్రాంత ఉద్యోగులకు పింఛన్లు లేవు. రోడ్లకు మరమ్మతుల్లేవు. తాగడానికి నీళ్లివ్వలేదు. మరి అప్పు తెచ్చిన రూ.8 లక్షల కోట్లు ఏమయ్యాయి?' అని షర్మిల సూటిగా ప్రశ్నించారు. వైకాపాకు ఓటు వేస్తే అది భాజపా ఖాతాలోకే వెళ్తుందని ఆరోపించారు. ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలకు ఇసుకపై ఉన్న ప్రేమ ప్రజలపై, పంటలపై లేదని విమర్శించారు.

# యూపీఏ హయాంలో ఆర్థిక వినాశనమన్న నిర్మలమ్మ.. కాంగ్రెస్ కౌంటర్



దిల్లీ: కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఆ పార్టీ నాశనం చేసిందని ఆరోపించారు.పదేళ్ల యూపీఏ హయాంలో ఆర్థిక వినాశనం జరిగిందని దుయ్యబట్టారు. 'శ్వేతపత్రం' స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆమె రాజ్యసభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దీనిపై స్పందించింది. వాస్తవాలను కప్పి పెట్టేందుకే 'శ్వేతపత్రం' నాటకం ఆడుతున్నారని ఆ పార్టీ దుయ్యబట్టింది.

ఆ పదేళ్లు నాశనమే..దేశ ఆర్థికవ్యవస్థ గురించి నిర్మలా సీతారామన్ మట్లాడుతూ.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2004-2014 మధ్య పలు తప్పిదాలకు పాల్పడిందన్నారు. కాంగ్రెస్ నిర్వాకం ఫలితంగానే వాజ్‌పేయీ హయాంలో 4 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం.. యూపీఏ హయాంలో గరిష్ఠ స్థాయికి చేరి ఆర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. కుదేలైన ఆర్థికాన్ని గత పదేళ్లలో ఐదో స్థానానికి తీసుకొచ్చామని చెప్పారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందన్నారు. అభివృద్ధిని ఆ పార్టీ విస్మరిస్తే.. అదే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. యూపీఏ నాటికి, ఇప్పటి పరిస్థితులకు ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు, పార్లమెంట్‌కు తెలియజేసేందుకే శ్వేతపత్రాన్ని విడుదల చేసినట్లు చెప్పారు.

**వాస్తవాలు దాచేందుకే: కేసీ వేణుగోపాల్**

'శ్వేతపత్రం'పై కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సమస్యలు, ఆర్థిక పరిస్థితి వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే 'శ్వేతపత్రాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. పీవీ, స్వామినాథన్, చరణ్‌సింగ్‌కు భారతరత్నను ఇవ్వడాన్ని స్వాగతిస్తూనే.. రాజకీయాల కోసం అవార్డులను వాడుకుంటున్నారని తప్పుబట్టారు.

# బాబ్రీ మసీద్ జిందాబాద్

## లోక్‌సభలో నినాదాలు

లోక్‌సభలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. జనవరి 22వ తేదీన అయోధ్యలో వైభవంగా జరిగిన బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవంపై చర్చ వాడివేడిగా సాగింది.

అధికార భారతీయ జనతా పార్టీతో ఎఐఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ వాగ్వివాదానికి దిగారు. ఘాటు వ్యాఖ్యలు చేశారు.నరేంద్ర మోదీ.. ఈ దేశం మొత్తానికీ ప్రధానిమంత్రి అనే భావనను విస్మరిస్తోన్నారని ఒవైసీ విస్మరించారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్క పౌరుడికీ ఆయన ప్రధానమంత్రేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని రాజ్యాంగం చెబుతోందని, దీనికి భిన్నంగా దేశంలో పాలన సాగుతోందని ధ్వజమెత్తారు.

హిందువులకు మాత్రమే ప్రతినిధిగా, వారికి మాత్రమే ప్రధానిగా మోదీ వ్యవహరిస్తోన్నారని ఒవైసీ మండిపడ్డారు. దేశంలో 17 కోట్ల మంది ముస్లింలు, ఇతర మైనారిటీలు నివసిస్తోన్నారని, వారు ఈ దేశ పౌరులేననే విషయాన్ని గుర్తు చేయాల్సి వస్తోందని చెప్పారు. మతాల వారీగా విభజించేలా పరిపాలిస్తోన్నారని ఆరోపించారు.మొఘలులకు ప్రతినిధిగా ఒవైసీ మాట్లాడుతున్నాడంటూ బీజేపీ సభ్యులు చేసిన దాడిని ఒవైసీ తిప్పికొట్టారు. బాబర్, ఔరంగజేబ్, మహ్మద్ అలీ జిన్నాలకు తాను ప్రతినిధినా అంటూ ఎదురుదాడికి దిగారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్యదైవం, మర్యాదా పురుషోత్తముడు శ్రీరాముడు అంటే తనకూ గౌరవమేనని తేల్చి చెప్పారు. రామ్ అంటే గౌరవం ఇస్తానని.. నాథూరామ్ గాడ్సేలకు కాదని ఒవైసీ స్పష్టం చేశారు.

హే రామ్ అంటూ రాముడిని తలచుకుంటూ ప్రాణాలొదిలిన మహాత్మాగాంధీని కాల్చి చంపిన ఘనత నాథూరామ్ గాడ్సేకు ఉందని ఒవైసీ ధ్వజమెత్తారు.



అలాంటి వారిని బీజేపీ సమర్థిస్తోందంటూ విమర్శించారు. స్వాతంత్రోద్యమంలో ముస్లింలు సైతం బలిదానాలు చేశారని, అండమాన్ కాలాపానీ జైలులో అమరులయ్యారని గుర్తు చేశారు.అయోధ్యలో బాబ్రీ మసీదు ధ్వంసం కాలేదని, అది ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బాబ్రీ మసీదు ఇప్పటికీ అయోధ్యలో ఉంది.. ఎప్పటికీ ఉంటుంది.. అని అన్నారు. బాబ్రీ మసీద్ జిందాబాద్, భారత్ జిందాబాద్.. అంటూ ఒవైసీ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఢిల్లీ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్




గత ప్రభుత్వంలో విద్యారంగం సర్వనాశనం అయ్యిందని.. విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టీ విక్రమార్క విమర్శించారు.ఫిబ్రవరి 10వ తేదీ శనివారం అసెంబ్లీలో భట్టీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన బడ్జెట్ పై ప్రసంగించారు.

మా ప్రభుత్వం.. రాష్ట్రంలో విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని.. ప్రతి పేదవాడికి విద్యను అందేలా చర్యలు తీసుకుంటామని భట్టి చెప్పారు. విద్యారంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఈ బడ్జెట్ లో రూ. 21వేల389 కోట్లు కేటాయించామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇందుకోసం బడ్జెట్ లో రూ. 500 కోట్లను కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో ఫీజు రీఇంబర్స్ మెంట్ తోపాటు స్కాలర్ షిప్ లను సకాలంలో అందజేస్తామని చెప్పారు. ఐటీఐ కాలేజీలకు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు వచ్చేలా మా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సర్కార్ ఆలోచన చేస్తుందన్నారు భట్టి. దీని కోసం గుజరాత్, ఢిల్లీ, ఒడిశా రాష్ట్రల్లో అధ్యయనంకు అధికారుల బృందాన్ని పంపిస్తామని చెప్పారు. ఓయూ తోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయించడం జరిగిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# వీఆర్ఏల అంశంపై అధ్యయనానికి ఐదుగురు సభ్యులతో కమిటీ




హైదరాబాద్: వీఆర్ఏలకు సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారి, ద
జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సభ్యులుగా..సీసీఎల్ఏ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా ఉన్నారు. వీఆర్ఏల అంశంపై వీలైనంత త్వరగా సిఫార్సులు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ, ఇతర విభాగాల్లో సర్వీసుల పునరుద్ధరణ, చట్టపరిమితి, న్యాయవివాదాలు తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెదేపా-జనసేన కూటమికి 136 అసెంబ్లీ,

## 21 ఎంపీ స్థానాలు ఖాయం: పృథ్వీ




నంద్యాల , తెదేపా-జనసేన కూటమి 136 అసెంబ్లీ, 21 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తుం దని జనసేన నాయకుడు, సినీనటుడు పృథ్వీరాజ్ ధీమా వ్యక్తం చేశారు. నంద్యాలలో 'జనసేన కోసం మెగా సైన్యం' కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు విశ్వనాథ్, సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అఖిల భారత చిరంజీవి అభిమానుల సంఘం అధ్యక్షుడు స్వామి నాయుడు, తెదేపా నేతలు మల్లెల రాజశేఖర్, ఎన్ఎండీ ఫరూక్, తులసిరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలో భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. డైమండ్ రాణిపై చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, తెదేపా, జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక విచారణ చేయిస్తామన్నారు. పోలవరం గేట్ల గురించి తెలియని అంబటి రాంబాబుకు ఈసారి టికెట్ లేదన్నారు. 360కి.మీ పాదయాత్ర చేసిన చెల్లికి, తల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. నా బీసీలు, నా మైనారిటీలు, నా ఎస్సీలు అని.. వారికి ఉన్న 26 పథకాలు తీసేశారన్నారు. శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు ఎవరిని అడిగినా ఇంత అరాచక పాలనను ఎప్పుడూ చూడలేదని చెబుతున్నారన్నారని తెలిపారు.

# నెల్లూరు జిల్లాలో రెండు లారీలు, ప్రైవేట్ బస్సు ఢీ.. ఏడుగురు మృతి



కావలి: నెల్లూరు జిల్లా కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఏడుగురు మృతి చెందారు.14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొదట ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్సు లారీని ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రైవేట్ బస్సు చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవికంగా ఉండాలి

## – గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది
## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

వరంగల్, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవికంగా ఉండాలి, గొప్పలకు పోయి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయవద్దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ గత బిఆర్ఎస్ పాలన వల్ల రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. ప్రభుత్వ బడ్జెట్ లో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కొసం కేటాయించిన 500 కోట్లు ఏ మేరకు సరిపడవన్నారు. ప్రతీ యూనివర్సిటీకి 300 కోట్ల నిధులు కేటాయించి, ఉన్నత విద్య ప్రమాణాల పెంపుకు కృషి చేయాలన్నారు. గురుకుల హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు 5500 కోట్లు ఉన్నాయని తెలిపారు. వెంటనే వాటిని విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేసి, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు 300 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా దీనిపై దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానలను దివాళా తీయించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హేతుబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపులో కోత విధించవద్దన్నారు. పెండింగు ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు



## నేడు సంత సేవాలాల్ గుడి ప్రారంభం



పాలకుర్తి, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం చీమలాభవి తండాలో లచ్చి రామ్, వెంకన్న సొంత నిధులతో సంతు సెవాలాల్ మహారాజ్ గుడిని నిర్మించారు. వారు చెప్పిన వివరాల ప్రకారం రాజస్థాన్లోని జైపూర్ నుండి సుమారు ఒకటిన్నర లక్షలతో సంతు సేవాలాల్ మహారాజు విగ్రహాన్ని కొనుగోలు చేసి తీసుకు వచ్చినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గుడిని నేడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సీరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## జ్యోతి సోమయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు



పాలకుర్తి, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు (సంఘం) జ్యోతి సోమయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సొమయ్యలు అన్నారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో వారి భౌతికాయం మీద ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం సోమయ్య మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమయ్య ఏసిరెడ్డి, మంతెన నారాయణరెడ్డితో ప్రజా ఉద్యమాల్లో చుడికైనా పాత్ర పోషించారని అన్నారు. గూడూరు గ్రామ ఉపసర్పంచ్ పదవి భాధ్యతలు నిర్వర్తించారు. వ్యవసాయ కూలీల రేట్లు పెంపుదల, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, గూడూరు గ్రామ (మాజి) శాఖ కార్యదర్శి సేవలందించారని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా, ఎన్ని ఆటంకాలు వచ్చినా, ఎన్ని రాజకీయ పరిణామాలు ఎదురైనప్పటికీ నమ్మిన ఆశయం కోసం పనిచేసిన వ్యక్తిగా వారిని కొనియాడారు. పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు జ్యోతి ఉపేందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మదర్, సిపిఎం నాయకులు సోమ అశోక్ బాబు, మాసం పెల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికిరా రాజు, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, మామిడాల సోమన్న, తోటకూరి శాంతమ్మ, లొంక సోమన్న, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు

### – వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్




వర్ధన్నపేట, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): ఇటీవల సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలు వర్ధన్నపేట మండల ప్రజలు నమ్మొద్దని శనివారం వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మధ్య చిన్నారులను ఎత్తుకెళ్తున్నారని వివిధ రకాల ప్రచారాలు సోషల్ మీడియాను వేదికగా తీసుకుని కొంతమంది వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి, ప్రజలు ఇబ్బందులు పడొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు తారసాపడినచో 100 డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు.

## ప్రజా పాలన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం లెక్కా దుబారా ఖర్చులకు, డాంభికాలకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టిందన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తం 2,75,891 కోట్లుతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని చెప్పారు. బడ్జెట్‌లో సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ వేసిందన్నారు. ఆరు గ్యారంటీల అమలకు బడ్జెట్‌లో 20 శాతానికి పైగా అంటే 53,196 కోట్ల నిధులు కేటాయించిందని సంతోషం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ విక్రయాలపై బల్దియా అధికారుల దాడులు




వరంగల్, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగర పరిధిలో పలుచోట్ల శనివారం బల్దియా అధికారులు ప్లాస్టిక్ విక్రయాలపై ద్వజమెత్తారు. పిన్నవారి వీధి, ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తున్న మొత్తం 8 దుకాణాలపై బల్దియా అధికారులు, సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డా: రాజేష్ తెలిపారు. చట్టప్రకారం విక్రయదారులపై 1 లక్ష 3 వేల రూపాయల జరిమాన విధించి, దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ నగరాన్ని ఇప్పటికే ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా ప్రకటించడం జరిగిందన్నారు.

ఈ నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ దుకాణ దారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి, సింగల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించవద్దని సూచించడం జరిగిందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఆదేశాలను అతిక్రమించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో దాడులు నిర్వహించి, దుకాణాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ల

### ఫ్లిల్డ్ వేరిఫికేషన్ పరిశీలించిన చైర్ పర్సన్ అరుణ



వర్ధన్నపేట, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇస్సంపల్లి జోనా ఆధ్వర్యంలో శనివారం వార్డుల వారీగా గ్యాస్ వేరిఫికేషన్ పై అధికారులు పర్యటిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన, మహాలక్ష్మీ పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ సంబందిత వివరాలపై వార్డు అధికారుల ద్వారా చైర్ పర్సన్ ఆంగోతు అరుణ ఫ్లిల్డ్ వేరిఫికేషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితులను పాఠశాల ఆవరణంలోకి రానివ్వకూడదు

### – అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



ఐనవోలు, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): జీఎంపిఎస్ సంఘం ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నలబేట్ట చిన్నరాజు యాదవ్ శనివారం ప్రభుత్వ పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆవుల వెంకటేశ్వర్లుని కలిశారు. ఇటీవల పాఠశాల విద్యార్థులను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేస్తున్నారని వస్తున్న వార్తలపై వారితో చర్చించారు. పాఠశాల ఆవరణంలోకి అపరిచితులను రానివ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. అనుమానితులు పాఠశాల ఆవరణంలో కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు స్పందిస్తూ పాఠశాల ఆవరణలో అపరిచితులు రాకుండా, విద్యార్థులను స్కూల్ టైంలో బయటకు పోకుండా తగిన చర్యలు తీసుకుంటమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏర్పడుతున్న పరిస్థితులపై సరైన అవగాహన కల్పిస్తామని చెప్పారు.

## నూతన సీఐ భాద్యతలు చేపట్టిన సూర్యప్రకాష్




వర్ధన్నపేట, ఫిబ్రవరి 10(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సీఐ జి. సూ ర్యప్రకాష్ శనివారం భా ద్యతలు చేపట్టారు. ఇటీవల వరంగల్ పోలీ స్ కమిషనరేట్ పరిధిలో బదిలీలు జరుగు త న్నాయి. ఈ బదిలీల్లో భాగంగా వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో జి. సూర్యప్రకాష్ నియమితులైనారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు గతంలో తాను రాజీపడిన సందర్భాలు లేవన్నారు. వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వారైనా సరే చట్టప్రకారం శిక్షార్హులే అన్నారు. గంజాయి, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించే ప్రసక్తేలేదన్నారు. పోలీస్ ఆదేశాలను అతిక్రమించి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. బాధ్యతలు చేపట్టిన సీఐకి వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, జాఫర్గడ్ ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది స్వాగతం తెలిపారు.

# జగన్ సీఎం అయ్యాక అసలు రంగు బయటపడింది

## జానీ మాస్టర్



నెల్లూరు: జగన్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల..కలగానే మిగిలిపోయిందని జనసేన నేత, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ విమర్శించారు. నెల్లూరులోని టిడ్కో ఇళ్ల వద్ద జనసేన కార్యకర్తలు మహాధర్నా నిర్వహించారు.ఆందోళనలో పాల్గొన్న జానీ మాస్టర్ మాట్లాడుతూ... రూపాయికే ఇల్లు అని లబ్ధిదారులకు శఠగోపం పెట్టారని విమర్శించారు. టిడ్కో ఇళ్లన్నీ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు.గత ప్రభుత్వంలో నిర్మించిన వాటిని లబ్ధిదారులకు ఇచ్చి ఉంటే.. వారికి అద్దె ఇళ్లలో అవస్థలు తప్పేవన్నారు. అధికారంలోకి వస్తే రూపాయికే ఇల్లు ఇస్తామన్న జగన్.. సీఎం అయ్యాక పూర్తిగా రివర్స్ అయ్యారని మండిపడ్డారు. రంగులు మార్చి.. తన అసలు రంగు బయటపెట్టారని ధ్వజమెత్తారు. ఇళ్లు ఇప్పించండి మహా ప్రభో అని మొరపెట్టుకున్నా.. సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పట్టించుకోలేదన్నారు. ఆయన గ్రాఫ్ పడిపోవడంతో పక్క జిల్లాకు పంపేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేదల కోసం కట్టించిన లక్ష గృహాలు వారికి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. టిడ్కో ఇళు ్ల ఇచ్చే వరకు పోరాడతానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

# "మెచ్యురిటీతో వ్యవహరించండి".

## పాక్ పొలిటికల్ పార్టీలకు ఆర్మీ చీఫ్ సూచన..



దాయాది దేశం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం బయటకు మాత్రమే కనిపిస్తుంది, లోపల అంతా నడిపేది, నడిపించేది ఆ దేశ ఆర్మీ, ఐఎస్ఐ అనేది అందరికి తెలిసిన విషయమే.ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాదం, వేర్పాటువాదం చెలరేగుతున్న నేపథ్యంలో ఆ దేశంలో ఎన్నికలు జరిగాయి. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించడంతో పాటు అతడి పార్టీ సింబర్ రద్దు చేసిన సమయంలో ఈ ఎన్నికలు జరిగాయి. అయితే, ఎన్నికల్లో నవాజ్ షరీఫ్ పార్టీ పాక్ ముస్లింలీగ్‌కి కానీ, బిలావల్ భుట్టో పార్టీ పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి కానీ క్లియర్ కట్ మెజారిటీ రాలేదు.ఈ నేపథ్యంలో స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో రాజకీయ నాయకులు "పరిపక్వత, ఐక్యత"తో వ్యవహరించాలని పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ పిలుపునిచ్చాడు. 25 కోట్ల జనాభా కలిగిన ప్రగతిశీల దేశంలో అరాచకం నుంచి ముందుకు సాగడానికి చేతులు కలపాలని ఆయన కోరాడు. పాక్ ఏర్పాటు తర్వాత నుంచి సగం కాలం ఆర్మీ జనరల్స్ పాలనలోనే ఉంది. దీంతో అక్కడి రాజకీయాల్లో పరోక్షంగా, ప్రత్యక్షంగా సైన్యం పాత్ర కీలకం. లండన్‌లో ప్రవాసంలో ఉన్న నవాజ్ షరీఫ్‌ని పాకిస్తాన్ పిలుపించి ఎన్నికల్లో పాల్గొనేలా చేసింది


పాక్ ఆర్మీనే అనే వాదన ఉంది. తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాన్ని అక్కడి ఆర్మీ కోరుకుంటోంది.ఇదిలా ఉంటే, నవాజ్ షరీఫ్-బిలావల్ భుట్టోలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు బిలావల్ భుట్టోతో మాజీ ప్రధాని షహబాజ్ షరీఫ్ చర్చలు జరిపారు. ఎవరు ఏ పదవి తీసుకోవాలనే దానిపై ఇరు పార్టీలు చర్చిస్తున్నాయి. 266 సీట్లు ఉన్న జాతీయ అసెంబ్లీలో నవాజ్ షరీఫ్ పార్టీకి 71 సీట్లు రాగా, భుట్టోకి 54 సీట్లు వచ్చాయి. చిన్నాచిత పార్టీలన్నీ కలిసి 27 స్థానాల్లో గెలిచాయి. ప్రభుత్వ ఏర్పాటుకు 133 స్థానాలు అవసరం. దీంతో అక్కడ హంగ్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది.

# ఆయన్ను అవమానిస్తే సహించను' ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



దిల్లీ: రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డీ) అధినేత జయంత్ చౌధరి రాజ్యసభలో మాట్లాడగా కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్)కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాతను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడాలనుకుంటే.. దానికంటే ముందు మీరు (ఛైర్మన్‌ను ఉద్దేశిస్తూ) ఏ నియమం ప్రకారం మాట్లాడాలనుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ మాట్లాడేందుకు ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. అలాంటి అనుమతిని మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాం. రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలుచేయడం కాదు" అంటూ ఖర్గే అభ్యంతరం వ్యక్తంచేశారు.

# క్రైమ్ కథా చిత్రాన్ని తలపించిన సింగోటం రాము హత్య..






తల్లి చేసేదే పాడు పని.. చాలదన్నట్టు కూతురును కూడా గలీజ్ దందాలోకి దింపింది. డబ్బున్న వాళ్లను టార్గెట్ చేసి, హనీట్రాప్‌తో ఉన్నదంతా ఊడ్చేస్తారు తల్లీకూతుళ్లు.డబ్బులన్నీ దండుకున్నాక దూరం పెట్టి.. మరో బడాబాబును టార్గెట్ చేస్తారు. చేసేది వ్యభిచారవృత్తే అయినా.. విలాసవంత జీవితం. కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ తరహా హనీట్రాప్‌తో తల్లీకూతుళ్లు కలిసి సింగోటం రామును గుట్టచప్పుడు కాకుండా మట్టుపెట్టారు. రాము నుంచి కోట్లు దండుకున్న తల్లీ, కూతురును ఎరగా వేసి పీడ వదిలించుకోవాలనుకుంది. పక్కా ప్లాన్‌తో రామును హత్య చేయించిందని పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సింగోటం రాము హత్య కేసు విచారణలో సంచలన విషయాలు, ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు వెలుగులోకి వస్తున్నాయి. రాముతో వ్యవహారం, రామును ట్రాప్ చేసిన తీరు, రాము హత్య%ౌా% అంతా ఓ క్రైమ్ కథా చిత్రాన్ని మించి ఉంది. వెబ్‌సిరీస్ రేంజ్‌లో తల్లీకూతుళ్లు ఇద్దరూ.. రౌడీషీటర్లు, ప్రియుడితో కలిసి రామును అంతమొందించారు. దీంతో కేసు నమోదు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన హిమాంబి, భర్తను వదిలేసి కూతురుతో సహా హైదరాబాద్‌కు మాకాం మార్చింది. యూసుఫ్‌గూడలో ఓ కానిస్టేబుల్ ఇంట్లో అద్దెకు దిగింది హిమాంబి. కానిస్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకుంది. హిమాంబి మాయలో పడ్డ కానిస్టేబుల్, డబ్బంతా ఆమెకే ఖర్చు పెట్టేశాడు. ఫ్యామిలీ, పిల్లలు అందరినీ దూరం పెట్టి హిమాంబినే ప్రపంచంగా మారాడు. చివరకు ఆ ఇంటిని కూడా హిమాంబి పేరు మీద రాసి ఇచ్చాడు. దీంతో తన పని పూర్తయ్యిందనుకున్న హిమాంబి.. ఆ కానిస్టేబుల్‌ను ఇంటి నుంచి వెళ్లగొట్టింది. ఆ ఇల్లు తనదేనని, నువ్వెవరో నాకు తెలియదని బుకాయించి, పీడవదిలించుకుంది.అంతేకాదు తన ఇంట్లోనే వ్యభిచార దందాకు తెరలేపింది. తాను వ్యభిచారం చేయడమే కాకుండా, ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమంది యువతులను తీసుకొచ్చి వ్యభిచారం చేయించేది హిమాంబి.


క్రమంగా బడా వ్యాపారులు, సంపన్నులను టార్గెట్ చేసింది. తన వలలో వేసుకుని.. అక్రమ సంబంధం పెట్టుకుని.. డబ్బులు దండుకునేది. కూతురు కూడా వయసుకు రావడంతో.. కూతురును కూడా బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టింది. వేలు.. లక్షలు.. దాటి కోట్ల రూపాయల ఆస్తుల కూడబెట్టింది హిమాంబి. విలాసవంతమైన జీవితం ఉండటంతో.. కూతురు కూడా వ్యభిచార వృత్తికి అలవాటు పడింది.ఇద్దరూ కలిసి బడాబాబులను హనీట్రాప్ చేయడం.. ఉన్నదంతా ఊడ్చేయడం.. ఏదోకటి చేసి దూరం పెట్టడం అలవాటుగా మార్చుకున్నారు. ఇదే క్రమంలో హిమాంబికి పరిచయమయ్యాడు సింగోటం రామన్న అలియాస్ పుట్టా రాము. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటంకు చెందిన రాము.. హైదరాబాద్‌లో రియల్‌ఎస్టేట్ , ఇతర వ్యాపారాలతో కోట్ల రూపాయలు సంపాదించాడు. దీనికితోడు సిటీ శివార్లు అడ్డగా జువ్వ ఆడేవాడు. జువ్వ ఆటతో రెట్టింపు డబ్బు సంపాదించాడు. దాదాపు వంద కోట్ల రూపాయలకుపైగా సంపాదించిన రాము, హిమాంబికి పరిచయమవడంతో గోల్డెన్ ఛాన్స్ అనుకుంది. రాముని తన వలపు వలలో బంధించి.. కోట్ల రూపాయలు దండుకుంది. రాము సంపాదించిన డబ్బులో ఎక్కువ భాగం హిమాంబికే సమర్పించుకున్నాడు. రాముతో డబ్బులు కూడా అయిపోయాయి. అప్పులు కూడా స్టార్ట్ చేశాడు. ఇంతలో హిమాంబి దగ్గరకు వెళ్తున్న క్రమంలో హిమాంబి కూతురు నసీమాను చూశాడు రాము. కూతురుతో పడక సుఖం కావాలని అడిగాడు రాము. తన కూతురు అలాంటిది కాదని, అడ్డు చెప్పింది హిమాంబి. పలుమార్లు రాము ఏకంగా నసీమాను వేధించాడు. దీంతో తెలివిగా ఆలోచించింది హిమాంబి. ఇక రాముతో పనేముంది.. పీడ వదిలించుకోవాలనుకుంది. కూతురుతో కలిసి పక్కా ప్లాన్‌తో రామును అత్యంత కిరాతకంగా హత్య చేయించింది.

అయితే%ౌా% రాము హత్యలో రౌడీ షీటర్లు, రాము స్నేహితుడు మణికంఠ ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు. ఇక్కడే పెద్ద ట్విస్ట్ !! టిక్ రేంజ్ లో మణికంఠ, హిమాంబి, నసీమా, రౌడీషీటర్ల మధ్య పరిచయం వెలుగులోకి వచ్చింది.

సింగోటం రాము.. జువ్వ ఆడే క్రమంలో మణికంఠ, వినోద్ పరిచయం అయ్యారు. గ్యాంగులుగా ఏర్పడి పలు ప్రాంతాలకు వెళ్తూ జువ్వ ఆడేవాళ్లు. ఈ ఆటలో రాము వంద కోట్ల రూపాయల వరకు సంపాదించగా.. మణికంఠ, వినోద్ మాత్రం 20 కోట్ల వరకు సంపాందించారు. దీంతో.. ఈర్ష్య మొదలైంది. మనస్పర్ధలు వచ్చాయి. రాము, మణికంఠ మధ్య గొడవ జరిగింది. మణికంఠను తీవ్రంగా కొట్టి, కారుతో ఢీకొట్టి, కారును పైకి ఎక్కించి హత్య చేయబోయాడు రాము. లక్కీగా మణికంఠ ప్రాణాలతో బయటపడినప్పటికీ, మొహానికి తీవ్ర గాయాలై, ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నాడు. రాము దాడిలో తీవ్రంగా గాయపడ్డ మణికంఠ%ౌా% కక్ష పెంచుకున్నాడు. రివేంజ్ తీర్చుకోవాలని రామును ఎలాగైనా అంతంచేయాలని అనుకున్నాడు. పలుమార్లు రెక్కీకూడా నిర్వహించాడు.

# విమానంలో విషాద ఘటన..






థాయ్‌లాండ్‌లో, థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో హృదయ విదారకమైన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రయాణిస్తున్న వ్యక్తికి అకస్మాత్తుగా గట్టిగా దగ్గు వచ్చింది.

పక్కనే ఉన్న వాంతి సంచిని అందుకుని అందులో వాంతులు చేసుకోవడం మొదలుపెట్టాడు. అతని పరిస్థితిని చూసిన విమాన సిబ్బంది సహాయం కోసం వచ్చారు. ఈ విషయాన్ని కెప్టెన్‌కు సమాచారం అందించారు. ఎమర్జెన్సీ అని గమనించిన కెప్టెన్ ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు విమానాన్ని తిరిగి థాయ్‌లాండ్ వైపు మళ్లించాడు. అయితే అప్పటికి చాలా ఆలస్యమైంది. ఆ వ్యక్తి విమానంలోనే మరణించాడు.

డైలీ మెయిల్ వార్తల ప్రకారం ఇది చాలా భయంకర ప్రమాదం అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ వ్యక్తి ముక్కు నుంచి నోటి నుంచి లీటర్‌ల కొద్దీ రక్తం కారింది. అయితే అతను అంతకుముందు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. అందుకే వేగంగా ఊపిరి పీల్చుకునే ప్రయత్నం మొదలుపెట్టాడు. ఆ తర్వాత అకస్మాత్తుగా వాంతులు చేసుకుని చనిపోయాడు.శు క్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. జర్మనీకి చెందిన 63 ఏళ్ల వ్యక్తి గురువారం రాత్రి 11.52 గంటలకు భార్యతో కలిసి బ్యాంకాక్ లో విమానం ఎక్కాడు. ఈ దంపతులు మ్యూనిచ్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్లైట్ ఎక్కిన వెంటనే ఆ వ్యక్తికి ఒక్కసారిగా గట్టిగా దగ్గు వచ్చింది. అతని ముఖం పూర్తిగా చెమటతో తడిసిపోయింది. విమానంలో ఉన్న ప్రయాణికులు అతనికి సహాయం చేయడానికి దగ్గరకు వచ్చారు. చామంతి టీ ఇచ్చి పల్స్ చెక్ చేశారు.


నోరు , ముక్కు నుండి ఫౌంటెన్‌లా ఎగసిన రక్తంఅయితే విమానం టేకాఫ్ అయిన వెంటనే ప్రయాణీకుడి ఆరోగ్యం వేగంగా క్షీణించింది. అతని నోటి నుంచి, ముక్కు నుంచి రక్తం ఫౌంటెన్ లా చిమ్మింది. అతడు వాంతి సంచి తీసుకుని అందులో వాంతులు చేసుకోవడం ప్రారంభించాడు. కొన్ని సెకన్లలో వాంతి సంచి వాంతితో నిండిపోయింది..అంతేకాదు అతని నోటి నోరు, ముక్కు నుండి నిరంతరం రక్తం కారుతోంది. రక్తమంతా ఎయిర్‌బస్ %ూా%380 విమానం గోడలపై కూడా చిమ్మడం ప్రారంభించింది. అప్పటికే ఆ వ్యక్తికి సహాయం చేసేందుకు సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. ప్రథమ చికిత్సను అందించడం ప్రారంభించారు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం అని కెప్టెన్‌కు సమాచారం అందించారు. హెల్త్ ఎమర్జెన్సీ కారణంగా విమానాన్ని బ్యాంకాక్‌కి మళ్ళీ తీసుకుని వెళ్తున్నట్లు కెప్టెన్ ప్రకటించాడు. అయితే అరగంటకే ఆ వ్యక్తి చనిపోయాడు.విమానం బ్యాంకాక్‌లో దిగిన వెంటనే ప్రయాణికులందరినీ దించేశారు. తర్వాత ఇతర విమానాల ద్వారా వారి వారి గమ్యస్థానాలకు పంపించారు. ఎందుకంటే ఈ ఘటన తర్వాత ఈ విమానాన్ని రద్దు చేశారు. అదే సమయంలో ఈ దారుణ ఘటనకు విమాన సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు తెలిపారు. విమానం ఎక్కిన వెంటనే ఆ వ్యక్తికి దగ్గు వచ్చినప్పుడు.. అతనికి వైద్య సదుపాయాన్ని అందించి ఉంటె.. అతని ప్రాణం కాపాడి ఉండేవారు అని చెప్పారు. అయితే ఫ్లైట్ అటెండెంట్లు పట్టించుకోకుండా టేకాఫ్ తీసుకున్నారని ఆరోపిస్తున్నారు.

ప్రయాణికులకు రూ.860 పరిహారం

తమకు కలిగిన అసౌకర్యానికి పరిహారంగా రూ.860 వోచర్లు ఇచ్చారని చెప్పారు. రెండు గంటల వరకు ఎవరూ తమని పట్టించుకోలేదని ప్రయాణికులు ఆరోపించారు. ఎయిర్‌పోర్టులో కూర్చున్న తమని తర్వాత ఇతర విమానాల ద్వారా వారి వారి గమ్యస్థానాలకు పంపించినట్లు ప్రయాణీకులు చెప్పారు.మరోవైపు ఈ సంఘటన సమయంలో విమానంలో ప్రయాణిస్తున్న మార్టిన్ మిస్ఫెల్డర్ (53) అనే వ్యక్తి తాను జ్యూరిచ్ నివాసిని అని చెప్పాడు. ప్యాసింజర్ పక్కన సీటులో కూర్చున్నాను. ఆ సంఘటన చాలా హృదయాన్ని కలచివేసింది. ఎందుకంటే అతని నోరు, ముక్కు నుంచి నిరంతరం రక్తం వస్తూనే ఉందని.. అప్పుడే అతని ప్రాణం రక్షించలేమని తాము గ్రహించామని పేర్కొన్నాడు. అంత రక్తాన్ని చూసి విమానంలోని ప్రయాణీకుల అరుపులు కూడా వినిపించాయి. ముందు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఆ వ్యక్తి ఈరోజు బతికే ఉండేవాడని చెప్పారు.

# వాహనదారులకు గుడ్ న్యూస్...

## ఫాస్టాగ్స్ ఉండవు.. కేంద్రం కీలక నిర్ణయం..




గతంలో టోల్ ప్లాజాల దగ్గర వాహనదారులు మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. తర్వాత ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు వసూలు చేసే ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టారు.ఇప్పుడు దీని స్థానంలో కేంద్రం కొత్తగా జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్‌ను వాహనదారులు రీఛార్జ్ చేయాలి, తగినంత క్యాష్ బ్యాలెన్స్ ఉండాలి. ప్రతిసారీ ఇలాంటి తలనొప్పులు లేకుండా, ఫాస్టాగ్‌ల నుంచి %ూా% ఆధారిత టోల్ సిస్టమ్‌కి మారాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల హైవే ప్రయాణం మరింత వేగంగా, సాఫీగా మారనుంది.ఫాస్టాగ్‌లు అనేవి ఎలక్ట్రానిక్ ట్యాగ్స్. వీటితో టోల్ ప్లాజాల వద్ద ఆగకుండా వాహనదారులు టోల్ ఛార్జీలు చెల్లించవచ్చు. ట్రాఫిక్ రద్దీ, వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి 2016లో వీటిని ప్రవేశపెట్టారు. అయితే ఇప్పటికీ లో-బ్యాలెన్స్ అలర్ట్స్, సాంకేతిక లోపాలు వంటి కొన్ని సమస్యలను వాహనదారులు ఎదుర్కొంటున్నారు. వీటికి పరిష్కారంగా %ూా% ఆధారిత టోల్ సిస్టమ్ తీసుకురావాలని ఇండియన్ గవర్నమెంట్ ప్లాన్ చేస్తోంది.

### ఎన్నో ప్రత్యేకతలు

ఆధారిత టోల్ సిస్టమ్ అనేది ఒక కొత్త టెక్నాలజీ. ప్రస్తుతం దీనిని ముంబైలోని అటల్ సేతు వంటి కొన్ని రహదారులపై పరీక్షిస్తున్నారు. ప్రత్యేక కెమెరాలతో కదిలే వాహనాల నంబర్ ప్లేట్లను స్కాన్ చేయడం ద్వారా ఇది పనిచేస్తుంది. ఆ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీతో వర్క్ అవుతాయి. ఈ సిస్టమ్‌లో వెహికల్ రిజిస్ట్రేషన్‌కు లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ నుంచి టోల్ అమౌంట్ డెబిట్ అవుతుంది.-ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్‌ల కంటే అనేక ప్రయోజనాలు ఆఫర్ చేస్తుంది. అవేంటంటే..

### బెనిఫిట్స్ ఇవే..

జీపీఎస్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించాల్సిన లేదా ఆపాల్సిన అవసరం రాదు. దీనివల్ల ప్రయాణ సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. ఇది ఫాస్టాగ్స్‌ను రీఛార్జ్ చేయడం లేదా తగినంత బ్యాలెన్స్ గురించి ఆందోళన చెందడం వంటి ఇబ్బందులను తొలగిస్తుంది. దీనివల్ల యూజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపడుతుంది. ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు కంటిన్యూగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోవచ్చు. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురుకావు.

### ఫాస్టాగ్స్ ఉంటాయా?

ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్స్‌ను పూర్తిగా భర్తీ చేసే అవకాశం లేదు. ప్రధాన రహదారులతో ప్రారంభించి క్రమంగా అన్ని చోట్లా దీనిని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే ఇది వచ్చినంత మాత్రాన ఫాస్టాగ్‌లు నిరుపయోగంగా మారవు. వీటిని చిన్న రహదారులపై లేదా బ్యాకప్ ఆప్షన్‌గా భవిష్యత్తులో కూడా ఉపయోగించవచ్చు.

### త్వరలో ప్రారంభం

2024, ఏప్రిల్ ప్రారంభంలో% ఆధారిత టోల్ సిస్టమ్‌ను దేశవ్యాప్తంగా ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పైలట్ ప్రాజెక్ట్‌ల విజయం, డేటా ప్రైవసీ వంటి ఏవైనా సమస్యలను పరిష్కరించాక ఈ సిస్టమ్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావచ్చు.

# కెనడాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు భారతీయులు మృతి




ఒట్టావా: కెనడాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు దుర్మరణం చెందారు. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం..చండీగఢ్‌కు చెందిన రీతిక్ ఛబ్రా(23) తన సోదరుడు రోహన్ (22) ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లారు. వీరికి సెనెకా కాలేజీలో పుణెకు చెందిన గౌరవ్ (24)తో పరిచయం ఏర్పడింది. ఈ ముగ్గురు ఇటీవల గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.రీతిక్ పుట్టిన రోజు వేడుక జరిపేందుకు వెళ్లిన వీరు రాత్రి ఆలస్యంగా తమ కారులో తిరిగి వస్తున్నారు. వేగంగా డ్రైవింగ్ చేయడంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఓ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, వేరే కారుతో పోటీ పడటం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆదివారం
11 ఫిబ్రవరి 2024త
జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

# రామ్ చరణ్ సినిమాలో జాన్వీకపూర్ రెమ్యునరేషన్ ఎంతో తెలుసా?



ఆర్ఆర్ఆర్ సినిమాతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా హీరోగా మారిపోయారు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు. దీనితర్వాత సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తన 16వ సినిమాను చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. కోడి రామ్మూర్తినాయుడు బయోగ్రీఫీగా తెరకెక్కనుందని చెబుతున్నారుకానీ దీనిపై సినిమా యూనిట్ అధికారికంగా ధ్రువీకరించలేదు. ఈ సినిమాలో హీరోయిన్ గా అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ను దర్శకుడు ఎంపిక చేశారు.


జాన్వీకపూర్ కు ఇది తెలుగులో రెండో చిత్రం అవుతుంది. తన మొదటి చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా సినిమా ఇది. దీనితర్వాత రామ్ చరణ్ సినిమాలో అవకాశం దక్కించుకుంది.

ఈ సినిమా కోసం రూ.6 కోట్ల పారితోషికం అందుకోబోతున్నట్లు తెలుస్తోంది. హిందీలో సినిమా చేసేందుకు రూ.3.5 కోట్ల రెమ్యునరేషన్ జాన్వీ తీసుకుంటుంది. అయితే తెలుగులోకి వచ్చేసరికి ఎక్కువ డిమాండ్ చేస్తోందంటున్నారు. బాలీవుడ్ లో తీసుకునే పారితోషికానికి డబుల్ తీసుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

పారితోషికాన్ని తగ్గించుకోవాలని నిర్మాత, దర్శకుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరి జాన్వీకపూర్ తగ్గించుకుంటుందో? లేదంటే వారు ఇచ్చినంత, తను అడిగినంత తీసుకుంటుందేమో చూడాలి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ ముద్దుగుమ్మ తెలుగులో మరిన్ని సినిమాలు ఒప్పుకునే అవకాశం ఉందంటున్నారు. బాలీవుడ్ కన్నా ఎక్కువ రెమ్యునరేషన్ ఇవ్వడంతోపాటు అగ్ర కథానాయకుల చిత్రాలన్నీ పాన్ ఇండియా సినిమాలుగానే తెరకెక్కనుండటంతో బాలీవుడ్ లో కూడా చేసినట్లుంటుందనే భావనలో ఈ అమ్మడు ఉందంట.

## ఒకప్పటిలా కాదు అయన.. బాలయ్య

## 2.0.. నాన్ స్టాప్ సినిమాలతో ఫ్యాన్స్ కి ఖుషి..



ఎలా.. క్రైసే.. బాలయ్య జోరు చూసాక అందరిలోనూ ఇలాంటి డౌట్సే వస్తున్నాయిప్పుడు. అఖండ ముందు వరకు 30 కోట్లున్న మార్కెట్.. పెరిగితే గిరిగితే ఏ 20 కోట్లో.. 30 కోట్లో పెరగాలి కానీ ఒకేసారి 100 కోట్లకు ఎలా వెళ్లిందా అని జుట్టు పీక్కుంటున్నారు. తాజాగా ఆయన మరో సెన్సేషనల్ దర్శకుడితో కు సిద్ధమవుతున్నారు. మరి అదేంటి..? ఇంతకీ బాలయ్య జోరుకు రీజన్ ఏంటి..?ఇప్పుడు మనం చూస్తున్నది




# ఓటీటీలోకి మోహన్ లాల్ పీరియాడికల్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాన్ నటించిన తాజా చిత్రం మలైకోట్టై వాలిబన్. లిజో జోస్ పెల్లిసరీ తెరెక్కించిన ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ లో సోనాలీ కులకర్ణి, హరీశ్ పేరడీతో సహా పలువురు ప్రముఖ నటీనటులు ప్రధాన పాత్రలు పోషించారు.

టీజర్స్, పోస్టర్స్, ట్రైలర్లతోనే ఆసక్తిని రేకెత్తించిన మలైకోట్టై వాలిబన్ తీరా థియేటర్లలోకి వచ్చాక పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజైన ఈ మూవీ మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులోనూ అదే పేరుతో రిలీజైనా ఇక్కడ కూడా పెద్దగా రెస్పాన్స్ రాలేకపోయింది. అయితే మోహన్‌లాల్ నటన, అలాగే లోని యాక్షన్ సీక్వెన్స్ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకున్నాయి. థియేటర్లలో యావరేజ్ గా నిలిచిన మలైకోట్టై వాలిబన్ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ మోహన్ లాల్ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో మార్చి 1 నుంచి మలైకోట్టై వాలిబన్‌ను స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

ఇక మలైకోట్టై వాలిబన్ కథ విషయానికి వస్తే.. ఇది పూర్తిగా పీరియాడికల్ మూవీ. 'మలైకోట్టై వాలిబన్' అంటే 'మలై కోట్టై ప్రాంతానికి చెందిన యువకుడు' అని అర్థం. దీనికి తగ్గట్టుగానేన బ్రిటిష్ పాలకుల నుంచి స్వాతంత్ర్యం కోసం మలైకోట్టై ప్రాంత ప్రజలు ఎలాంటి పోరాటం చేశారన్న నేపథ్యంలో ఈ మూవీ తెరకెక్కింది. కుస్తీ యోధుడు వాలిజన్ పాత్రలో మోహన్ లాల్ అభినయం అందరినీ ఆకట్టుకుంది. ఈ ను ఇండియాలో సెంచరీ ఫిల్మ్స్, ఓవర్సీస్‌లో ఫార్ ఫిల్మ్ కంపెనీ, ఆశీర్వాద్ స్ కో ఎల్ఎల్పీ నిర్మించాయి.



# ముంబైలో ఇళ్లు కొన్న సౌత్ ఇండియన్ స్టార్స్ వీరే.

చాలా మంది సౌత్ ఇండియన్ సెలబ్రిటీలు ప్రజంట్ బాలీవుడ్‌లో బిజీగా ఉన్నారు. ఈ వరుసలో రష్మిక మందన్న, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్ సహా చాలా మంది స్టార్స్ ఉన్నారు.కన్నడ నటుడు యష్ కూడా బాలీవుడ్‌లో మంచి మార్కెట్ సంపాదించాడు. దీంతో చాలామంది దక్షిణాది తారలు ముంబైలో ఇళ్లు కొన్నారు.అల్లు అర్జున్ : 'పుష్ప' తో బాలీవుడ్‌లో తనదైన ముద్రవేశాడు నటుడు అల్లు అర్జున్. ఆయన నటించిన 'పుష్ప 2' చిత్రం హిందీలోనూ విడుదలవుతోంది. ఈ క్రమంలో బన్నీ ముంబైలో ఇల్లు కొన్నాడు. ముంబైకి వెళ్తే.. ఈ ఇంట్లోనే ఉంటారు.సూర్య: నటుడు సూర్య దంపతులకు ముంబైలో ఒక అపార్ట్మెంట్ఉంది. సూర్య పిల్లలు ముంబైలో చదువుతున్నారు. అందుకే ఈ ఇంటిని కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. అలానే నటి జ్యోతిక బాలీవుడ్‌లో ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. రామ్ చరణ్: నటుడు రామ్ చరణ్‌కు ముంబైలో విలాసవంతమైన ఇల్లు ఉంది. ఈ ఇంటి ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. %===% తర్వాత చరణ్ ఇమేజ్ ఓ రేంజ్‌కు చేరింది. దీంతో అతను చేసే లు ప్యాన్ ఇండియా వైజ్ రిలీజ్ అవుతున్నాయి.
తమన్నా భాటియా: నటి తమన్నా భాటియా సౌత్ ఇండియాతో పాటు బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్నారు. విజయ్ వర్మతో డేటింగ్ చేస్తున్న ఈమె త్వరలో పెళ్లి చేసుకోబోతుంది. కాగా తమన్నాకు ముంబైలో విలాసవంతమైన ఇల్లు ఉంది.
పూజా హెగ్డే: హిందీ చిత్రసీమలో నటి పూజా హెగ్డేకు మంచి డిమాండ్ ఉంది. చాలా హిందీ ల్లో నటించింది. ఆమెకు ముంబైలో ఇల్లు ఉంది. పనుల నిమిత్తం ముంబై వెళ్లినప్పుడు అక్కడే ఉంటుంది.
రష్మిక మందన్న: నటి రష్మిక మందన్న సౌత్ ఇండియాతో పాటు హిందీలోనూ బిజీగా ఉంది. అక్కడ ఇల్లు కొనుగోలు చేసింది. ముంబైలోనే కాకుండా బెంగళూరు, హైదరాబాద్‌లో రష్మికకు ఇళ్లు ఉన్నాయి.

కాజల్ అగర్వాల్: నటి కాజల్ అగర్వాల్ ప్రస్తుతం తన కొడుకు సంరక్షణలో నిమగ్నమై ఉంది. పెళ్లి తర్వాత ముంబైలో సెటిల్ అయ్యింది. ముంబైలో ఆమెకు అందమైన ఇల్లు ఉంది.

# ఆ స్టార్ హీరో వల్లే నా కన్యత్వాన్ని కోల్పోయా

## శిల్పా శెట్టి



సౌత్ నటీనటులతో పోలిస్తే నార్త్ వాళ్ల ఆలోచనలు చాలా భిన్నంగా ఉంటాయి. బాలీవుడ్‌లో లవ్, బ్రేకప్, విడాకులు, ఎఫైర్స్ వంటి విషయాల్లో వారు చాలా క్లారిటీగా ఉంటారు.

బాలీవుడ్ కొన్ని షోల్లో అయితే బహిరంగంగానే శృంగారం గురించి చర్చించుకుంటారు. బాలీవుడ్ నటులకు ఎఫైర్లు కొత్తేం కాదు. అలనాటి అమితాబ్ నుంచి నేటి అలియా వరకు అందరూ ఎఫైర్లు సాగించిన వారే.

తాజాగా ఓ స్టార్ హీరోయిన్ హీరోతో తనుకున్న ఎఫైర్ బయటపెట్టడమే కాకుండా... అతని వల్లే తన కన్యత్వం కూడా కోల్పోయానంటూ ఓ బాంబు పేల్చింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు..బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శిల్పా శెట్టి. దీనిపై పూర్తి వివరాల్లోకి వెళ్తే...పొడుగు కాళ్ల సుందరిగా శిల్పాశెట్టికు బాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది.తెలుగులో సాగర కన్యగా ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారామె.

తెలుగులో పెద్దగా అవకాశాలు రాకపోవడంతో హిందీ సినిమాలకు మాత్రమే శిల్పా శెట్టి పరిమితం అయింది. 48 ఏళ్ల వయస్సులో కూడా ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను అలరిస్తోంది ఈ హాట్ బ్యూటీ. అయితే తాజాగా శిల్పా శెట్టికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చిన్న వయస్సులోనే సినిమా ఇండస్ట్రీకి వచ్చిన శిల్పా శెట్టి 22 ఏళ్ల వరకు ఎవర్నీ ముద్దు కూడా పెట్టుకోలేదట.

శిల్పా శెట్టి మొదటి ముద్దు బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్‌తోననే వార్త గతంలోనే వైరల్ అయింది. అంతేకాదు ఈ అందాల భామతో డేటింగ్ చేసిన మొదటి హీరో కూడా అక్షయ్ కుమార్ అని తెలుస్తోంది.అక్షయ్ కుమార్ వల్లే శిల్పా శెట్టి తన కన్యత్వం కోల్పోయిందనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది. అమెరికన్ షో బిగ్ బ్రదర్‌లో పాల్గొన్న సమయంలో శిల్పా శెట్టి 22 సంవత్సరాల వయసులోనే కన్యత్వాన్ని కోల్పోయినట్లు చెప్పుకొచ్చింది.

దీంతో అక్షయ్ కుమార్ వల్లే శిల్పా శెట్టి కన్యత్వం కోల్పోయిందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనిపై శిల్పా శెట్టి , అక్షయ్ కుమార్ ఎవరూ స్పందించలేదు. శిల్పాశెట్టి వ్యాపార వేత్త రాజ్ కుంద్రాను వివాహం చేసుకుంది. వీరికి వియాన్, సమీషా అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అటు అక్షయ్ కుమార్ సైతం హీరోయిన్ ట్వింకిల్ ఖన్నాను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం శిల్పా శెట్టి కన్యత్వానికి గురించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.